## ప్రకటనదారులకు విజ్ఞప్తి

ప్రజాదర్బార్ దిన పత్రికలో ప్రచురించుట కొరకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, మరియు ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు.

**పోస్టల్ అడ్రస్ : ప్రజాదర్బార్ దిన పత్రిక కార్యాలయం**

శర్మా కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, ఉప్పల్ , హైదరాబాద్.

ఫోన్ & ఫ్యాక్స్ 040-27201814, సెల్ : 9440391525

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## సుప్రీంలో వరుణ్ పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : వివాదస్పద వ్యాఖ్యలు చేసి జైలుపాలు అయిన బీజేపీ యువనేత వరుణ్‌గాంధీపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తనపై ప్రయోగించిన నాసా చట్టాన్ని సవాల్ చేస్తు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ విచారణకు రానుంది. వచ్చే ఎన్నికల్లో ప్రచారం చేయకుండా, పోటీ చేయకుండా యూపీ ప్రభుత్వం, తనపై కుట్ర చేస్తున్నాయని వరుణ్ తాను దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం వరుణ్ ఈటా జైల్లో ఉన్నారు.

సంపుటి : 14 సంచిక 344 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | శుక్రవారం ఏప్రిల్ 03 , 2009 పేజీలు 6 వెల : 2/-

# పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

### చంద్రబాబు నాయుడు

హైదరాబాద్ , ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల అధికారాల బదిలీపై తొలి సంతకం చేస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో 'కలర్ 'ఫుల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. అలాగే మలి సంతకాన్ని నగదు బదిలీ పథకంపై చేస్తామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ పని చేస్తోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ఆదాయాన్ని గణనీయంగా పెంచామని చంద్రబాబు తెలిపారు. విప్లవాత్మక సంస్కరణలు తెదేపా సొంతమని, ఎప్పుడూ వినూత్న పథకాల వైపు మొగ్గు చూపుతామన్నారు. నిర్ధిష్ట ప్రణాళికతో ప్రజల సంపద, ఆదాయాన్ని పెంచుతామన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. నగదు బదిలీ పథకం ద్వారా నిరుపేదలకు రూ.2,000, పేదలకు రూ.1500, మధ్య తరగతి ప్రజలకు రూ.1,000 నగదును బ్యాంకుల ద్వారా కుటుంబ మహిళకు అందజేస్తామన్నారు. ఈ



గురువారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు టిడిపి మేనిఫెస్టోను విడుదల చేసినప్పటి దృశ్యం.

నగదు పథకం దేశంలోనే వినూత్నమైనదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. నగదు బదిలీ వల్ల ఆర్థిక అసమానతలు తగ్గుతాయని, ఈ పథకంపై విమర్శలు అర్థ రహితమన్నారు. అలాగే నిరుపేద కుటుంబానికి ఉచితంగా కలర్ టీవీలు పంపిణీ చేస్తామన్నారు. టీవీ వినోదం కోసం మాత్రమే కాదని, విజ్ఞానం కూడా అందిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక తెలంగాణపై రాజకీయ చర్చలు, చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు. తెలంగాణాపై తమకు స్పష్టమైన వైఖరి ఉందన్నారు. వైద్యాన్ని గ్రామీణులకు అందుబాటులో ఉంచుతామ న్నారు. వ్యవసాయంలో మన రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండేలా చేస్తామన్నారు. దీనికోసం ఓ బోర్డును ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులకు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. రైతురక్షణ నిధిని 500 కోట్లతో ఏర్పాటు చేస్తామన్నారు. యువత దేశానికి వెన్ను ముకని బాబు అన్నారు. వారికోసం యువత సాధికారికత పథకాన్ని ప్రవేశపెట్టి ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున కల్పిస్తామని అన్నారు. 1250 ఆధునిక అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. 5 ఏళ్లలో అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 10వేల కోట్లతో ఉపాధి కల్పన, నెలకు 1000 రూపాయల నిరుద్యోగభృతి ఇస్తామ

మిగతా 2వ పేజిలో...

### జూలై ఆఖరినాటికి 2 లక్షల ఎకరాలకు

# సాగునీరు అందిస్తాం

### ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్

కడప, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : ఈ ఏడాది జూలై ఆఖరి నాటికి పులివెందుల నియోజకవర్గంలోని 2లక్షల ఎకరాలకు సాగునీటిని అంది స్తామని ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ ప్రకటించారు. పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్‌ను దాఖలు చేసిన అనంతరం పులివెందులలోని జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. గత 30 సంవత్సరాల నుంచి నియోజకవర్గ ప్రజలు రాజకీయంగా తనను తన కుటుంబాన్ని రాజకీయంగా ఆదిరిస్తు వస్తున్నారని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన తన వెన్నంటే ఉన్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజల బలం అండదం వల్లే తాను ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కూడా తనను తన కుమారున్ని ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. 1996 ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా తనకు అండగా నిలిచిన పులివెందుల నియోజకవర్గ ప్రజలను ఏనాటికి మరచిపోలేనని చెప్పారు. రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. అయితే ఆ అభివృద్ధిని అడ్డుకునేందుకు మహాకూటమి విఫలయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రతి పేదవానికి కాంగ్రెస్ పార్టీయే అండగా నిలువగలదని ఆయన చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలోని లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందించే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు.



ఈ పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. కడప పార్లమెంటు అభ్యర్థి జగన్ మాట్లాడుతూ చంద్రబాబు,

మిగతా 2వ పేజిలో...

# టిడిపితోనే సామాజిక న్యాయం

### బాలకృష్ణ

కడప, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : రాష్ట్రంలో టిడిపి వల్లే సామాజిక న్యాయం జరిగిందని ప్రముఖ సినీనటుడు బాలకృష్ణ అన్నారు. ఎన్‌టిఆర్ సామాజిక న్యాయం తెలుగువాడి ఆత్మగౌరవం పేరిట పార్టీని స్థాపించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో టిడిపి ఆవిర్భావంతోనే వెలుగులు నిండాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలకృష్ణ రాయచోటి నియోజక వర్గంలోని రామాపురంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులను ఉద్దేశించి గురువారం ప్రసంగించారు. అంతకు ముందుగా బుధవారం రాత్రి రాయచోటికి చేరుకున్న బాలకృష్ణ అక్కడే బసచేసారు. అక్కడి నుండి దారి పొడవునా అన్ని గ్రామాల ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన రామాపురంకు చేరుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యాసంస్థలు, రహదారులు, ఇతర సౌకర్యాలు చంద్రబాబునాయుడు పాలనలోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు రైతుబజార్లను ఏర్పాటు చేసారని అన్నారు. నేడవి దళారుల కేంద్రాలుగా మారయని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం రాష్ట్రాభివృద్ధి పట్ల కాంగ్రెస్ ఏనాడు చిత్తశుద్ధితో వ్యవహరించలేదని దుయ్యబట్టారు. వైద్యం పేరిట కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కార్పొరేట్



ఆసుపత్రులకు కట్టబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు కేటాయించకుండా వాటిని నిర్వీర్యం చేసిందని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. సెజ్‌ల పేరిట నిరుపేదల భూములను బలవంతంగా తీసుకుని కార్పొరేట్ సంస్థలకు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టిందని

మిగతా 2వ పేజిలో...

# లండన్‌లో ఒబామాతో మన్మోహన్ భేటి

లండన్, ఏప్రిల్ 2 : అమెరికా అధ్యక్షుడు ఒబామాతో గురువారం ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ భేటీ అవుతారు. పాక్, ఆఫ్ఘన్‌లు టెర్రరిస్టుల స్వర్గధామంగా మారాయని ఇద్దరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. ఉగ్రవాదంపై ఉక్కు పాదం ఎలా మోపాలో చర్చిస్తారు. అటు ఏ-20 సమావేశాల వేదిక నిరసనలతో హోరెత్తిపోతోంది. ప్రధాని మన్మోహన్‌సింగ్ , అమెరికా అధ్యక్షుడు ఒబామాతో తొలిసారి భేటీ కానున్నారు. లండన్ జరుగుతున్న ఏ-20 సమావేశాల్లో పాల్గొంటున్న నేతలిద్దరూ గురువారం ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారు. పాకిస్థాన్, ఆఫ్ఘన్‌లలో పెచ్చు మీరుతున్న ఉగ్రవాదంపై సమావేశం దృష్టి సారించే ఛాన్సుంది. టెర్రరిస్టుల కేంద్రంగా పాక్ మారిపోయిందంటున్న మన్మోహన్ కఠిన చర్యలు తీసుకోవాలంటున్నారు. కొంత వరకూ ఇదే అభిప్రాయం ఉన్న ఒబామా కూడా సానుకూలంగా స్పందిస్తారంటున్నారు. అమెరికా వర్గాలు. ఈ మధ్యే ప్రకటించిన ఉపఖండ సైనిక స్ట్రాటజీ కూడా భారత్ వాదనకు అనుకూలంగానే ఉందని వారు గుర్తు చేస్తున్నారు. మరోవైపు అగ్రరాజ్యాల ఆర్థిక విధానాల వల్లే ప్రపంచం మాంద్యంలో మునిగిపోయిందంటూ జీ20 వేదిక ముందే నిరసనలు పెరుగుతున్నాయ్. సమావేశాలు ఫైనాన్షియల్ ఫూల్స్‌డే రోజున మొదలెట్టారంటూ ఆందోళనకారులు స్లోగన్స్ చేశారు.



గురువారంనాడు కౌన్సిల్ ఛైర్మన్స్ ఛాంబర్ లో శాసనమండలికి కొత్తగా ఎన్నికయిన సభ్యులు రోశయ్య, రాజాలింగం, పి. ఇందిరలు ప్రమాణస్వీకారం అనంతరం మండలి ఛైర్మన్ చక్రపాణితో కలిసి ఫోటో దిగిన దృశ్యం.

# ఈనెల 7న సోనియా పర్యటన

హైదరాబాద్ , ఏప్రిల్ 2 : కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఈనెల 7న రాష్ట్రంలో ఒక రోజు పర్యటించనున్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఆమె మూడు బహిరంగ సభల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. మహబూబ్‌నగర్ , భువనగిరి, విజయనగరంలో సోనియా ఎన్నికల సభలు ఉంటాయని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. సోనియా పర్యటన లోగా వైఎస్, డిఎస్‌లు వేర్వేరుగా తొలివిడత ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో తొలి విడత ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకుని రావాలని భావిస్తున్నారు.

### 3వ తేదీన 3 గంటలకు పాలకొల్లులో

# చిరంజీవి నామినేషన్

ఏలూరు, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ ప్రతినిధి) : ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు తన స్వంత జిల్లాలోని పాలకొల్లులో నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిరంజీవి సతీమణి సురేఖ కూడా పాల్గొంటారు. గురువారం ఉదయమే చిరంజీవి కుటుంబ సభ్యులంతా జిల్లాకు చేరుకున్నారు. అల్లు అరవింద్ సతీమణి కూడా పాలకొల్లు విచ్చేశారు. 19 ఏళ్ళ సుదీర్ఘ విరామం తరువాత చిరంజీవి తన పురిటిగడ్డ మొగల్తూరు గ్రామానికి రానున్నారు. ప్రజా అంకితయాత్రలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన చిరంజీవి తన జన్మస్థలంపై మమకారం చంపుకోలేక మంగళవారం అర్ధరాత్రి మొగల్తూరులో కారులో షికారు చేశారు. మొగల్తూరు గ్రామస్థులంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఆయన ఈ గ్రామాన్ని చిరంజీవి తిలకించినట్లు ఆయనే స్వయంగా మీడియాకు తెలిపారు. చిరంజీవి తమ గ్రామానికి వచ్చారన్న విషయం పత్రికల్లో



చదివిన మొగల్తూరువాసులు ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే శుక్రవారం పాలకొల్లులో నామినేషన్ వేసిన తరువాత ముత్యాలపల్లి, పేరుపాలెం, నర్సాపురం మీదుగా మొగల్తూరు గ్రామానికి చిరంజీవి రానున్నారు. దాంతో మొగల్తూరులోని ఆయన బాల్యస్నేహితులు పువ్వాడ రాజా సహా పలువురు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సంఘర్షణ సినిమా షూటింగ్ సమయంలో ప్రమాదానికి గురైన

మిగతా 2వ పేజిలో...

## సత్య వచనం

- నిజాయితీపరులు కొత్తవారి చూసి ఎప్పుడూ భయపడరు.
- నీవు మాట్లాడే లక్షలాది పదాలలో ఏన్ని మాటలు దేవుని గూర్చి పలుకుతున్నావు ?
- ఏది ముఖ్యం ? ఆడంబరమయమైన జీవితము లేక ఆదర్శ విలువలతో కూడు కున్న జీవితమా ?

ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము

# మీకు అండగా ఉంటా ..టిజి

**కర్నూలు ఏప్రిల్ 2(ప్రజాదర్బార్ ప్రతినిధి)..** నగరంలోని కారల్‌మార్క్స్ నగర వాసులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని కర్నూలు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిజివెంకటేష్ హామి ఇచ్చారు. నగరంలోని చల్లాకాంపౌండ్, ధర్మపేట, కారల్‌మార్క్స్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసి కెనాల్ పక్క ఉన్న గుడిసెవాసులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంత వాసులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నగరంలోని పలు ప్రాంత



ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోంటున్నారని, నీటి సమస్య పరిష్కారానికి

మిగతా 2వ పేజిలో...